# నవభూమి హైదరాబాద్

07 ఆగస్టు,2025 గురువారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in




## పరిధి దాటి ప్రవర్తిస్తే..
# వడ్డీతో సహా చెల్లిస్తాం

- కాంగ్రెస్ కార్యకర్తలకు, పోలీసులకు ఎమ్మెల్యే సబితా హెచ్చరిక
- మహేశ్వరం నియోజకవర్గంలో రసాభాసాగా మారిన రేషన్ కార్డుల పంపిణీ
- ప్రొటోకాల్ పాటించకుండా అవమానించడంతో ఆగ్రహం

**హైదరాబాద్ ఆగస్టు 6 నవభూమి :** బాలాపూర్ మండలంలో రేషన్ కార్డుల పపింణీ కార్యక్రమం రసాభాసగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రొటోకాల్ పాటించలేదని బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అధికారికంగా నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సొంత కార్యక్రమంలా మార్చేశారని గులాబీ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసులు ఓవర్‌యాక్షన్‌తో బీఆర్ఎస్ శ్రేణులపై దాడులకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బాలాపూర్ మండల పరిధి మల్లాపూర్ ఏవైఆర్ గార్డెన్‌లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. ఉదయం 11:30 గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం మధ్యాహ్నం 2:15 నిమిషాలకు ప్రారంభమైంది. అయితే కార్యక్రమం మొదలు కావడంతోనే ప్రొటోకాల్‌పై రగడ మొదలైయింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి హాజరైన ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, వై అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు వేదికపై కూర్చున్నారు. ఇదే కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి పాల్గొన్నారు. అయితే సభలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై ఎమ్మెల్యే సబితారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారికంగా నిర్వహించ వలసిన కార్యక్రమంలో సంబంధం లేని వ్యక్తులను ఎలా కూర్చోబెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు కూడా తోడవడంతో సభా ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం' అంటు గంటల తరబడి నినాదాలు చేశారు. దీనికి ప్రతిగా కాంగ్రెస్ నాయకులు కూడా నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**గాంధీభవన్‌లో నిర్వహించుకోవాలి**

సబితారెడ్డి మాట్లాడుతూ.. ఒకవేళ ఇది పార్టీ కార్యక్రమం అయితే గాంధీ భవన్‌లో నిర్వహించుకోవాలని.. తమకేమీ అభ్యంతరం లేదన్నారు. అధికారిక కార్యక్రమం అయితే ప్రోటోకాల్ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. సంబంధం లేని వ్యక్తులు వేదికపై కూర్చుంటే మంత్రి ఎందుకు అభ్యంతరం చెప్పరని సబితారెడ్డి ప్రశ్నించారు. చట్టానికి విరుద్ధంగా కార్యక్రమాలు చేస్తామంటే అలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేది లేదని సభావేదిక నుంచి దిగిపోయిన ఎమ్మెల్యే సబితారెడ్డి.. దాదాపు రెండుగంటల పాటు ఎమ్మెల్సీ వాణీదేవి, బీఆర్ఎస్ నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

పేద ప్రజలకు అధికారికంగా ఇవ్వాల్సిన రేషన్ కార్డుల పంపిణీని రాజకీయం చేయడం మంచి పద్దతి కాదన్నారు. గతంలో ప్రొటోకాల్ పాటించలేదన్న నాయకులు అప్పుడే ఎందుకు అడగలేదన్నారు. తమకు.. దమ్ము, ధైర్యం ఉంది కనుకనే ప్రొటోకాల్ పాటించాలని నిలదీస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ సొంత కార్యక్రమంలా నిర్వహిస్తున్నారంటూ ఆగ్రహించిన ఎమ్మెల్యే సబితారెడ్డి, బీఆర్ఎస్ నేతలు కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామన్నారు. సభాస్థలి నుంచి బయటికి వెళ్లిపోయారు.

**వేలు ఎత్తితే విరిచేస్తా..**

ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతున్న క్రమంలో కొందరు కాంగ్రెస్ నాయలు వేలు ఎత్తి బెదిరించగా.. 'వేలు ఎత్తుతే విరిచేస్తా' అని ఆమె ఘాటుగా సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నేతలు తమ ఇండ్ల నుంచి రేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ పరంగా ఇస్తున్న రేషన్ కార్డుల పంపిణీలో ప్రోటోకాల్ పాటించకుండా.. ప్రశ్నించినవారిపై దాడులు చేస్తారా అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఎంతోకాలం ఉండదని పోలీసులు, అధికారులు గుర్తించుకోవాలన్నారు. మహిళా నాయకులని కూడా చూడకుండా వారిపై పోలీసులు దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. పోలీసులు పరిధి దాటి ప్రవర్తిస్తే తాము అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తిరిగిస్తామన్నారు.

**బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల దాడి..**

రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై పోలీసులు ప్రతాపం చూపించారు. సభలో ప్రోటోకాల్ రగడ జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ నేతలపై పోలీసులు పిడుగుద్దులు కురిపించారు. కాగా, పోలీసుల దాడిలో బీఆర్ఎస్ నాయకుడు ఎంఏ సమీర్ తీవ్రంగా గాయపడటంతో పాటు స్పృహ కోల్పోయాడు. వెంటనే బీఆర్ఎస్ శ్రేణులు అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే మరింత రెచ్చిపోయిన పోలీసులు.. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను సభా ప్రాంగణం నుంచి బయటకు పంపిచేశారు. ఈ తోపులాటలో పలువు రు బీఆర్ఎస్ శ్రేణులకు గాయాలయ్యా యి. పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త సమీర్‌ను.. ఆస్పత్రికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు.

**జర్నలిస్టులపైనా పోలీసుల దాడులు**

రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ కవరేజీ కోసం వచ్చిన జర్నలిస్టులపైనా పోలీసులు దాడులు చేశారు. ప్రోటోకాల్ రగడను వీడియో తీస్తున్న జర్నలిస్టు సంతోష్, ప్రవీన్, ఇతర జర్నలిస్టులను వీడియో కవరేజీ చేయవద్దంటూ కెమెరాలను లాక్కోవడంతో పాటు వారిని తోసివేశారు. దీంతో జర్నలిస్టులు పెద్ద సంఖ్య లో నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. 'మంత్రి శ్రీధర్‌బాబు డౌన్ డౌన్' అ ంటూ నినాదాలు చేశారు. జర్నలిస్టులపై దాడిని ఎమ్మెల్యే సబితారెడ్డి తీవ్రంగా ఖం డించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే జర్నలిస్టుల పై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా ముగించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అక్కడి నుంచి వెనుదిరిగారు.



## వరద ముంపు సమస్యను
# పరిష్కరిస్తాం

- వరద నీటి కాలువ నిర్మాణానికి పరిశీలన
- డోయెన్స్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 6:** ముంపు సమస్యను పరిష్కరించడానికి వరదనీటి కాలువ నిర్మాణం చేపడతామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో ముంపు సమస్య పరిష్కారానికై నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం కోసం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ డోయన్స్ కాలనీ ఔట్ లెట్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన వర్షాకాలంలో చెరువు నిండి లోతట్టు కాలనీలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరలోనే చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు



త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని సూచించారు. డోయన్స్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ ఈఈ శిరీష, డీఈ ఆనంద్ హాజరయ్యారు. డోయన్స్ కాలనీ నాయకులు లింగారెడ్డి, నర్సింహ్మా రెడ్డి, ప్రకాష్, రామకృష్ణ, అనంత రెడ్డి, కాలనీవాసులు సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## ఇమామ్ మౌజన్‌ల వేతనాల పునరుద్ధరణకు గడువు పెంపు

- మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా

**హైదరాబాద్ ఆగస్టు 6 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని జులై 31 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొడగించడం జరిగిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదులలో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్ లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హైదరాబాద్ లోని హజ్ హౌస్‌లో గల వక్ఫ్ బోర్డు కార్యాలయంలో లేదా జిల్లాలలోని కలెక్టరేట్ లలో వక్ఫ్ కార్యాల యాలలో అందజేయాలని అన్నారు. ఈ అవకాశాన్ని ఇమాం, మౌజన్ లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం 8520860785 నంబరుకు సంప్రదించాలన్నారు.



# తెలంగాణ కోసమే జీవితం అంకితం

- ఖాజాగూడలో జయశంకర్ సార్ జయంతి
- నివాళి అర్పించిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్ర సాధనకై తన జీవితాన్నే ధారపోసిన మహానుభావుడు ఆచార్య జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబ కొనియాడారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల ఖాజాగూడలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సాయిబాబా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ప్రతిక్షణం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించిన ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెన్నం రాజు, రాగం జంగయ్య యాదవ్, దార్గుపల్లి నరేష్, అంజమ్మ, జగదీశ్, ఆకుల యాదగిరి, శామ్లెట్ శ్రీనివాస్ మధు, అజీమ్, ఖాదర్ ఖాన్, వెంకట్ రెడ్డి,సురేష్, తాహెర్, బురాన్, బాలమణి, పాల్గొన్నారు.

## గౌతమ్‌నగర్‌లో ఘనంగా జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని, తెలంగాణ జాతిపిత, ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఎప్పటికీ చిరస్మరణీయులేనని అన్నారు .ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, బైరు అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ చందానగర్ కమిటీ నియామకం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 6:** భారతీయ విద్యార్థి పరిషత్ చందానగర్ టౌన్ కమిటీని ప్రకటించారు. బుధవారం చందానగర్ లో జరిగిన కార్యక్రమానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రిషి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఏబీవీపీ చందానగర్ టౌన్ అధ్యక్షుడిగా అధ్యాపకుడైన భూమయ్య, కార్యదర్శిగా తరుణ్, ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కొత్త కమిటీ యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు, విద్యార్థుల హక్కుల కోసం పోరాడేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థి పరిషత్ నాయకులు కొత్త కార్యవర్గానికి అభినందనలు తెలియచేశారు

## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 6-** తెలంగాణ రాష్ట్ర జాతిపిత, స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు.



తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా యావజ్జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి స్వర్గీయ ఆచార్య జయశంకర్ అని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఈసందర్భంగా తెలిపారు.



# రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు

# సిఎస్ అధ్యక్షతన సమావేశం



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 06 ::** రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు తీరుపై ఈ రోజు సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో, రాష్ట్రంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ సంస్కరణల అమలు స్థితిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సంస్కరణలను అమలు చేయడంలో తెలంగాణ నిరంతరం అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా ఉందని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, నియంత్రణ ప్రక్రియలను సరళీకృతం చేయడం ద్వారా మరింత మెరుగుదలకు గణనీయమైన అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ ప్రయత్నాలు చాలా కీలకమని ఆయన అన్నారు. సంస్కరణల ఎజెండాను విజయవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి తెలిపారు. వివిధ సంస్కరణల అమలుపై కేంద్ర ప్రభుత్వం సూచించిన గడువును ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారిణి, టాస్క్ ఫోర్స్ సభ్యురాలు శ్రీమతి సుకృతి లిఖి సులభతర వాణిజ్య విధానంలో భాగంగా అమలు జరుగుతున్న సంస్కరణలలో రాష్ట్ర పనితీరును ప్రశంసించారు, సంస్కరణల అమలు చేయడంలో తెలంగాణ చాలా బాగా పనిచేస్తోందని అన్నారు. అయితే, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి, దాని పెట్టుబడి ఆకర్షణను పెంచడానికి మరింత కృషి చేయవలసిన అవసరాన్ని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రాలు వ్యాపార సంస్కరణల అమలును కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలియజేశారు.

కీలక విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు సమావేశానికి హాజరై, వారి వారి శాఖలు అమలు చేస్తున్న సంస్కరణలు గురించి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో రవాణా, రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఐటీఈ%డ%సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, కార్మిక, ఉపాధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లతో బీజేపీకి సంబంధం లేదు

# కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 6-** నగరంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దే బాధ్యత..

సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు.

కామారెడ్డి డిక్లరేషన్ సంగతేంటి.. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు.

విమర్శల జల్లు.. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.

# రూ.7,500 కోసం ఘర్షణ

## కేపీహెచ్‌బి కాలనీలో మహిళపై కత్తితో దాడి

## తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 6:** రూ. 7,500 బాకీ విషయంలో ఘర్షణకు దారితీసి మహిళపై కత్తితో దాడి చేసిన ఘటన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ సెవెన్త్ ఫేజ్‌లో జరిగింది. స్థానికుల సమాచారం ప్రకారం, మణిమాల అనే మహిళ అక్కడ కిరాణా షాపు నిర్వహిస్తోంది. ఈమె వద్ద ప్లంబింగ్ పనులు చేసే ఓ వ్యక్తి సుమారు రూ.7,500 విలువైన కిరాణా సరుకులు తీసుకున్నాడు. అయితే బాకీ ఎంతకీ చెల్లించకపోవడంతో ఇరువురి మధ్య తరచూ వాగ్వాదం జరుగుతూ వచ్చింది. ఈరోజు ఉదయం మణిమాల మరోసారి డబ్బులు అడగడంతో ఘర్షణ ముదిరింది. తాగిన మైకంలో ఉన్న ఆ వ్యక్తి కత్తి తీసుకుని ఆమెపై దాడి చేశాడు. దీంతో మణిమాల తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, మాదాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కూకట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు.

# ఢిల్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు



**ఉప్పల్ -నవభూమి:** ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడిబోయిన గిరిబాబు, నాయకులు బోరంపేట కృష్ణ, సుర్వి మురళి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఢిల్లీలో కొనసాగుతున్న 42 శాతం రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకే తాము ఢిల్లీ వచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అగ్ర నాయకులు అంతా పాల్గొంటున్న పాల్గొంటున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ కార్యక్రమాల్ని విజయవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

# అయోధ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన పాయం ప్రమీల

**మణుగూరు ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారి అకాల మరణానికి చింతిస్తూ. మణుగూరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వేదికగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఘన నివాళులర్పించిన నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సతీమణి పాయం ప్రమీల. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు

# ఉప్పల్ ముదిరాజ్ స్మశానవాటిక,శాంతినగర్ కమ్యూనిటీ హాల్ రూ.56 లక్షల నిధులు మంజూరు

- కమ్యూనిటీ హాల్,గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితా పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్ ముదిరాజ్ స్మశానవాటిక కు శాంతినగర్ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.15 లక్షలు, ముదిరాజ్ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.31 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు,శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ శాంతినగర్ కమ్యూనిటీ హాల్ మరియు ముదిరాజ్ శ్మశానవాటిక కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ తిక్క ప్రకాష్, కొక్కొండ యాదగిరి, ఎడ్ల అగ్రిపరాజు,లింగంపల్లి రామకృష్ణ,అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ, ఎడ్ల చందర్,రుతవ్వ,గట్టు ఇందిరా గారు,గుండెల్లి అనిత,జనగాం విజయ,కొడికల్ల విజయ ముదిరాజ్ సంఘం నాయకులు మహంకాళి కృష్ణ, ఈగ అంజయ్య ,ఈగ లక్ష్మణ్, రాపాక వెంకటేష్,ఈగ సంతోష్, రాపాక నర్సింగ్, ఈగ బాబు,తలారి వెంకటేష్, ఈగ రాజేష్, మహంకాళి రాజు, తలారి జహంగీర్, తలారి విజయ్, కుక్కల విజయ్, తలారి వినయ్ పాల్గొన్నారు



# ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

- కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి
- సత్యనగర్ కాలనీలో రూ.కోటి 50 లక్షలతో పనుల పరిశీలన

**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. సత్యానగర్ కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి 50లక్షల నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు.ఉప్పల్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు.డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 8 కోట్లతో సూపర్ సక్కర్ అనే యంత్రంతో పూడికతీత పనులను చేపట్టామని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా పనులను ఉప్పల్ డివిజన్‌లోనే చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటేపల్లి విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ ముదిరాజ్,జనరల్ సెక్రటరీ పోగుల సంజీవ్ రెడ్డి,ట్రెజరర్ శివ కుమార్,కుశంగళ వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ మోహన్,చంద్ర శేఖర్,శివ రామ్, బీరప్ప, భాను, రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ అంజన్న, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్,జనగాం రామకృష్ణ,భాస్కర్ రెడ్డి,వెంకట్ రెడ్డితదితరులు పాల్గొన్నారు




# వాసవీ.. ఏంటిది?

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 6:** నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ వాసవీ గ్రూప్ ఆక్రమణలపై హైడ్రా ఎట్టకేలకు కొరడా ఝుళిపించింది. వాసవీ సరోవర్ పేరిట వేల కోట్ల ప్రాజెక్టును నిర్మించేందుకు ఏకంగా చెరువులపై కన్నేసింది. దాదాపు 17 వెడల్పు ఉండేలా బఫర్ విడిచి పెట్టకుండా చెరువు కింద వచ్చే వరద కాలువను పూడ్చివేసింది. ఇన్నాళ్లు ఆక్రమణలు లేవంటూ బుకాయించిన సదరు సంస్థ బాగోతాలపై చర్యలు తీసుకున్నారు అధికారులు. సదరు సంస్థ నాలాలు, వరద కాలువలు కబ్జా చేసి భారీ భవంతులను నిర్మించడంతో.. స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం ఆయా నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భరత్ నగర్-ఖైతలాపూర్ మార్గంలోని కాముని చెరువు, మైసమ్మ చెరువును కలుపుతూ సాగే వరద కాలువను కబ్జా చేసి నీటి ప్రవాహాన్ని అడ్డుకుని దాదాపు 17 మీటర్ల వెడల్పుతోపాటు, ఇరువైపులా 9 మీటర్ల చొప్పున బఫర్ విడిచి పెట్టకుండా నిబంధనలను అతిక్రమించింది వాసవీ గ్రూప్ సంస్థ. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ సమీపంలోని ముల్లకత్వ చెరువు, కాముని చెరువు, మైసమ్మ చెరువులను కలుపుతూ వెళ్లే వరద కాలువలో మట్టి పోసినట్లుగా అధికారులు గుర్తించారు. నిర్మాణ సంస్థపై కేసు పెట్టాలని హైడ్రా కమిషనర్ అధికారులను ఆదేశించగా.. నాలా ఆక్రమణలను వెంటనే తొలగించాలనే ఆదేశంతో.. యుద్ధ ప్రాతిపదికన హైడ్రా అధికారులు జేసీబీలు, టిప్పర్లతో మట్టిని తరలించారు. ఆ మట్టిని వాసవీ నిర్మాణ సంస్థకు చెందిన స్థలంలోనే పడేయగా.. వరద కాలువ ఆక్రమణలపై వాసవీ గ్రూప్ నిర్మాణ సంస్థపై కూకట్‌పల్లి పీఎస్‌లో ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఇరువైపులా ఉన్న రిటైనింగ్ వాల్‌తో నిర్మించిన కాలువ మధ్యలో స్లాబ్ వేసేందుకు ఉద్దేశించిన పిల్లర్లను కూడా తొలగించాలని సదరు సంస్థకు అధికారులు సూచించారు.



# పిల్లలకు తల్లి పాలు ఎంతో ఉపయోగం: మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 6:(నవభూమి ప్రతినిధి)** బ్రెస్ట్ ఫీడింగ్ డే సందర్భంగా సూరారం కాలనీలోని సీతారామయ్య నర్సింగ్ కాలేజ్ కరస్పాండెంట్ దాక్షాయిని. ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఈ సందర్భంగా బ్రెస్ట్ ఫీడింగ్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తు తల్లి పాల యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పది. తల్లి పాలుశిశువులకుసంపూర్ణ పోషకాహారం, ఇది వారి ఎదుగుదలకు, అభివృద్ధికి ఎంతో అవసరం. తల్లి పాలు శిశువు యొక్క రోగనిరోధక శక్తినిపెంచి,వ్యాధులనుండి రక్షిస్తుంది. ఇది తల్లి బిడ్డ మధ్య బంధాన్ని ఏర్పరచడంలో సహాయపడుతుంది అనిమాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి డాక్టర్ సేహనాజ్, కాలేజ్ నర్సులు, టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 6:** మోదీ ఎన్డీఏ ప్రభుత్వానికి జంతర్ మంతర్ చౌరస్తా నుంచి నేను సూటిగా సవాల్ విసురుతున్న మా డిమాండ్ ను ఆమోదిస్తారా.. లేకపోతే మిమ్మల్ని గద్దె దించి ఎర్రకోటపై మూడు రంగుల జెండా ఎగరేస్తాం. మా నాయకుడు రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసి.. 42 శాతం ఓబీసీ రిజర్వేషన్లు సాధించుకుంటాం అయ్యా నరేంద్ర మోదీ .. మీ గుజరాత్ నుంచి గుంట భూమి మేం అడగలేదు%ా% మీ పోరుబందర్ పోర్టు నుంచి చుక్క నీరు అడగలేదు. మా తెలంగాణ రాష్ట్రంలో మా గడ్డపై మా బలహీన వర్గాల సోదరులకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చుకుంటామని అడిగితే మీ గుజరాత్ కు వచ్చిన కడుపుమంట ఏంటి? మా బిల్లులను తుంగలో తొక్కే అధికారం ఎవరిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రజలతో మీ అవసరం తీరిందా.. మీ బంధం తెగిపోయిందా? తెలంగాణ మోడల్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దేశ రాజకీయాల్లో సునామీ సృష్టించబోతుంది ఆ సునామీలో ఎన్డీఏ బంగాళఖాతంలో కలవబోతోంది.. మోదీ కుర్చీ దిగబోతున్నారు. అటల్ బిహారీ వాజ్ పయి, ఆరెస్సెస్ చేయలేని పనిని 2029 ఎన్నికల్లో మా నాయకుడు రాహుల్ గాంధీ చేసి చూపిస్తారు ఎన్నికల యుద్ధంలో మోదీ ఓడించి గద్దె దింపుతాం.. జంతర్ మంతర్ సాక్షిగా ఇదే మా శపథం మోదీ పేరుతోనే ఎన్నికలకు రండి బీజేపీకి 150 కంటే ఒక్క సీటు ఎక్కువ రానివ్వం

# రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి అనువైన సమయం

## పాఠశాల ప్రవేశ సమయం అని చెబుతున్న వైద్యులు

**ఖైరతాబాద్ ఆగస్టు 06 (నవభూమి ప్రతినిధి)-** టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో అంటే 4 మరియు 6 సంవత్సరాల మధ్య పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు (డిటిపి) మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. శిశువులుగా వున్నప్పుడు ఇవ్వబడిన ప్రాథమిక టీకాలు ప్రాథమికంగా రక్షణను అందిస్తున్నప్పటికీ, డిఫ్తీరియా, కోరింత దగ్గు మరియు పోలియో వంటి వ్యాధులకు యాంటీబాడీ స్థాయిలు పిల్లలు పాఠశాలకు వెళ్లే వయస్సు వచ్చే సమయానికి గణనీయంగా తగ్గుతాయని పరిశోధనలో తేలింది. జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్ ప్రకారం, 6, 10 మరియు 14 వారాలలో మూడు డిటిపి మోతాదులను, తరువాత 16 నుండి 24 నెలలకు బూస్టర్‌ను భారత ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది. అదనంగా, బాల్యంలో రెండు పాక్షిక మోతాదుల పోలియోను సూచించబడింది. అయితే, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) బలమైన సిఫార్సులు ఉన్నప్పటికీ, 4 నుండి 6 సంవత్సరాల బూస్టర్ డోస్ తరచుగా మిస్ అవుతోంది. డాక్టర్ అంజుల్ దయాల్, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, డైరెక్టర్ ఆఫ్ పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్, అంకుర హాస్పిటల్ వారు మాట్లాడుతూ,లి "పాఠశాలలోకి అడుగు పెట్టటమంటే సామాజికంగా చురుకైన వాతావరణంలోకి ప్రవేశిస్తున్నట్లే . ఈ దశలో, సిఫార్సు చేయబడిన బూస్టర్‌తో వారి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడం వల్ల మన



సమాజాలలో ఇప్పటికీ వ్యాపించే తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుండి వారిని రక్షించడంలో సహాయపడుతుంది. ఇది పాఠశాలల్లో వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది"అని అన్నారు. డాక్టర్ దయాల్‌లి ఇంకా మాట్లాడుతూ , "ఇమ్యునైజేషన్ ప్రయాణంలో 4 నుండి 6 సంవత్సరాల వయసులో బూస్టర్ ఒక కీలక మైలురాయి. సకాలంలో టీకాలు వేయడం అనేది మన పిల్లలను ఆరోగ్యంగా ఉంచగల అత్యంత నమ్మదగిన మార్గాలలో ఒకటి.." అని అన్నారు. పాఠశాలలు ప్రవేశ సమయంలో నవీకరించబడిన ఆరోగ్య పత్రాల కోసం పాఠశాలలు ఎక్కువగా అడుగుతుండటం , సకాలంలో బూస్టర్ మోతాదులు వేయించటానికి , తరగతి గది రక్షణను బలోపేతం చేయడానికి మరియు ప్రారంభ రోగనిరోధకత యొక్క ప్రయోజనాలను కౌమారదశలోకి విస్తరించడానికి సహాయపడుతుంది. మరిన్ని వివరాల కోసం, దయచేసి సంప్రదించండి: శివ చిట్ల 91 9849282502

డా అంజుల్ దయాళ్ సీనియర్ కన్సల్టెంటంట్ పెఅడిట్రిసియా డైరెక్టర్ ఆఫ్ పెడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ అంకుర హాస్పటల్ హైదరాబాద్

# ఘనంగా టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

## మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు

- **టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన సందర్భంగా టిఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ ఎస్ ఎం హుసేని (ముజీబ్ ) ఆధ్వర్యంలో కేంద్ర సంఘంలో వేడుకలు**



**ఖైరతాబాద్ ఆగస్టు 06 (నవభూమి ప్రతినిధి)-** టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మారం జగదీశ్వర్ జన్మదిన సందర్భంగా టిఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ ఎస్ ఎం హుసేని (ముజీబ్ )గారి ఆధ్వర్యంలో కేంద్ర సంఘంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ కార్యదర్శి శ్రీ కురాడి శ్రీనివాస్ గారు హాజరై కేక్ కట్ చేయించడం జరిగింది మరియు శాలువా గజమాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుసేని (ముజీబ్ ) ఆధ్వర్యంలో ఎం ఎన్ జె క్యాన్సర్ ఆస్పత్రిలో నాంపల్లి బంగారు మైసమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కస్తూరి వెంకట్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ కేర్ రాజ్ కుమార్ కోశాధికారి జక్కుల బాలరాజు ఉపాధ్యక్షులు ఒమర్ ఖాన్ %శ్రీ% జాయింట్ సెక్రెటరీ ఖలీద్ పబ్లిసిటీ సెక్రటరీ వైదిక శాస్త్ర జాయింట్ సెక్రటరీ జి గీత ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముకీం ఖురేషి ఈఎన్టి ఆసుపత్రి అధ్యక్షులు తూముకుంట రాజు ఈఎస్ఐ ప్రెసిడెంట్ జాఫరీ అసోసియేట్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ఎంఎన్ జె ఆధ్యక్షులు శివకుమార్ కార్యదర్శి శేఖర్ ఓ ఎం సి అధ్యక్షులు అనిల్ కుమార్ హరీష్ స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఉద్యోగులు మరియు మిత్రులు ఉస్మాన అల్లి రామకృష్ణారెడ్డి రాష్ట్ర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు

# ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీల రిజర్వేషన్‌పై ధర్నా కార్యక్రమం

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 6:** రేపు బీసీల రిజర్వేషన్ బిల్లుకు మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శంగా ఉంది, దేశానికి దశ, దిశను నిర్దేశిస్తుంది, రిజర్వేషన్ బిల్లును ఆమోదిస్తున్నామని, మా గొంతు కలుపుతామని కాంగ్రెస్ ఎంపీలతో పాటు, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ధర్నా వద్దకు వచ్చి మద్దతు తెలిపారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన చట్టబద్ధమైన పనులు పూర్తి చేసాం, పార్లమెంట్లో చర్చ కోసం మన ఎంపీలు అడ్జెండ్మెంట్ మోషన్ ఇచ్చి మాట్లాడుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం తన పనిని పూర్తి చేసింది కేంద్రమే ఆమోదముద్ర వేయాలి అన్నారు. దశాబ్దాల ఓబీసీలకల నెరవేరాలి, అసెంబ్లీలో మద్దతు తెలిపిన బిజెపి పార్లమెంట్ లోను మద్దతు తెలియజేస్తుందని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. బీసీల రిజర్వేషన్ అంశం కాంగ్రెస్, బిజెపి పార్టీలకు సంబంధించింది కాదు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదనీ డిప్యూటీ సీఎం అన్నారు. తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారింది, తెలంగాణ రైజింగ్.. రైజింగ్ అన్నారు. బిల్లు పంపిన తర్వాత ఆర్డినెన్స్ ఏంటని అవగాహన లేని కొందరు నేతలు మాట్లాడుతున్నారు కానీ స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ మించకుండా బిఆర్ఎస్ నేతలు పెట్టిన పరిమితిని తొలగించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ఆర్డినెన్స్ తెచ్చిందనీ డిప్యూటీ సీఎం వివరించారు. కేంద్ర నుంచి బిల్లు తెచ్చుకుంటే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ 50% మించకూడదన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన నిబంధన అడ్డం వస్తుంది కాబట్టి ఆర్డినెన్స్ తెచ్చాం అన్నారు. జంతర్ మంతర్ ధర్నా భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అందులో ఎలాంటి సందేహం లేదని డిప్యూటీ సీఎం అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం, విద్య ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ త్వరితగతిన సాధించేందుకు, రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లును ఆమోదింప చేసుకునేందుకు చేపట్టిన ఈ ధర్నా ఆషామాషీ వ్యవహారం కాదు అని డిప్యూటీ సీఎం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్తు క్యాబినెట్ ఆమోదించి బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ కు పంపాం అన్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడం మా బాధ్యత అని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే చేపట్టినప్పుడు ఇది సాధ్యమా అని పలువురు నేతలు అవహేళనగా మాట్లాడారు, చేసి చూపిస్తామని మా నాయకుడు రేవంత్ రెడ్డి చెప్పి చేసి చూపించారని తెలిపారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది, సర్వేలో ఏ చిన్న పొరపాటు జరగకుండా సైంటిఫిక్ గా సర్వే చేయాలని నా ఆధ్వర్యంలో ఉన్న ప్రణాళికా శాఖకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ అప్పగించింది. 1.05 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల సేవలు వినియోగించుకుని ఏ రాజకీయ పార్టీ ప్రశ్నించలేని రీతిలో సర్వేను విజయవంతంగా పూర్తి చేశాం అన్నారు.

# ఘనంగా జయశంకర్ 91వ జయంతి వేడుకలు

**మేడ్చల్ (నవభూమి బ్యూరో)** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికి ఆచరణీయమని, ఎంతో స్ఫూర్తి దాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన గావించి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఉద్యోగి, పౌరుడు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీరాణీ, ఎఓ రాంమోహన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.భూబారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులనుఆదేశించారు.బుధవారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా శామీర్ పేట్ తహాసీల్దారు కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు.విద్యార్థులు మనసులోని భయాన్ని బిడియాన్ని వదిలి తమ ఆలోచనలను అందరి ముందు చెప్పినప్పుడే వారి శక్తి సామర్థ్యాలు సృజనాత్మకత మెరుగవుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు

విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారు లకు సూచించారు.మూడు చింతలపల్లి మండలంలోని జగ్గం గుడాలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని

బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు.

తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటిస్తూ బోర్డుపై లెక్కలను బోధించారు గణితాన్ని అర్థం చేసుకొని ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారువసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ముడ్చింతలపల్లి ఎమ్మార్వో ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

**పట్టాభి రామాలయం, ప్రగతి నగర్, కూకట్‌పల్లిలో ఎంఎస్ఎంఇ అవగాహన శిబిరాన్ని నిర్వహించాము**

జిల్లా ప్రస్తుత ఎల్ డిమం సి .శివప్రసాద్ , మేడమ్ మాధురి , రిటైర్డ్ కమ్ కోఆర్డినేటర్ శ భుజంగ రావు , సామాజిక కార్యకర్త శ్ మూర్తి , సిబ్బంది మరియు సమీపంలోని బ్యాంకుల శాఖ సిబ్బంది మరియు సుమారు 100 మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఎంఎస్ఎంఇ ముఖ్యత బ్యాంకులలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విశ్వకర్మ మొదలైన పథకాలు, రుణ అర్హత అవసరమైన పత్రాలు వివరంగా వివరించబడ్డాయి. సైబర్ ముప్పు మరియు వాటిని ఎలా రక్షించుకోవాలో కూడా అవగాహన కల్పించడం జరిగిఈరోజు జూన్ 2025 త్రైమాసి జెఎంఎల్ బిసి బి ఎల్ బిసి మావేశం మూసాపేట, కూకట్‌పల్లి జిహెచ్ఎంసి బాచుపల్లిమునిసిపాలిటీ, నిజాంపేట, బాలానగర్, దుండిగల్, గండిమైసమ్మ మునిసిపాలిటీలకు కన్వీనర్ బాల్ నగర్ చీఫ్ మేనేజర్ ఐ జీ కునాల్ సహకారంతోనిర్వహించడం జరిగింది.ఇందులో డిఐపిఓ మేడమ్ మాధురి, మూసాపేట జిహెచ్ఎంసి పిఓ ఇంద్రసేన ఆ మునిసిపాలిటీ శాఖలతో పాటు ఇతర పిఓలు, ఆర్ ఆర్ సిసి, సిసిలు పాల్గొన్నారు.ఎసిపి లక్ష్య సాధన మరియు ఇతర అన్ని అజెండాఅంశాలనుసమీక్షించారు. నామినేషన్ మరియు తో పాటు మ సంతృప్త శిబిరాల ప్రాముఖ్యతను కూడా నొక్కిచెప్పారు.మున్సిపల్ పిఓలు మద్దతుతో ఎస్ లింకేజీలను సమీక్షించడం జరిగిందిమేడ్చల్ మండలంలో ఎస్సీ బాలికల హాస్టల్లో పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త. బుధవారం మేడ్చల్ లో పర్యటించి బాలికల వసతి గృహాన్ని జెడ్పి సీఈవో కాంతమ్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి జి వినోద్ కుమార్ తో కలిస ఆమె పరిశీలించారు.

బాలికల హాస్టల్ విద్యార్థులు ఉండుటకు అనుకూలంగా లేనందున భవనం యొక్క స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు,గర్ల్స్ హాస్టల్లో వంటగదితో పాటు అన్ని గదులను, పరిసర ప్రాంతాలు కలియతిరి ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న బాలికల హాస్టల్ ను మార్చుటకు అనువుగా ఉన్న జిల్లా పరిషత్ భవనం, ఎంపీడీవో భవనాల లో ఉన్న వసతులు, సదుపాయాలను ఆమె పరిశీలించారు, ఈ రెండు భవనాల్లో అన్ని మౌలిక వసతులు కలిగియున్న ఏదైనా ఒక భవనంలోకి వసతి గృహాన్ని మార్చుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహాయ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి, ఎంపీడీవో, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స

పిల్లల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా, రాష్ట్రవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఆగస్టు11,2025నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏవైనా కారణాలతో మందు తీసుకోలేకపోయిన పిల్లల కోసం మోప్ అప్ డేను ఆగస్టు 18, 2025 న నిర్వహించనున్నారు.

ఇప్పటికే ఫిబ్రవరి 2025న జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని, అనివార్య కారణాల వల్ల వాయిదా వేసి, తాజాగా ఆగస్టులో నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఈ సందర్భంగా మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా. సి ఉమా గౌరీ మాట్లాడుతూ,పిల్లల ఆరోగ్యంగా ఎదుగుదల కోసం నులిపురుగుల నివారణ అత్యంత అవసరం. ఇవి పోషకాహార లోపానికి, బలహీనతకు, చదువుపై దుష్ఫలితాలకు కారణమవుతాయి. అందుకే ప్రతి తల్లి%-%తండ్రి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి

ఈ కార్యక్రమంలో:1-5 సంవత్సరాల పిల్లలకు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 6-19 సంవత్సరాల పిల్లలకు: ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్లు జూనియర్ కాలేజీల ద్వారా నులిపురుగుల నివారణ మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో సమన్వయంగా, మండల స్థాయి శిక్షణలు, హెల్త్ సెంటర్ స్థాయి ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. వీ. కౌశిక్ మాట్లాడుతూ,ప్రతి బడిలో, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అవసరమైన మందులు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పిల్లలు ఈ మందులను తప్పకుండా తీసుకోవాలి. అందరికీ నులిపురుగుల నివారణ మందులు అందించే లక్ష్యంతో మాపు అప్డేను కూడా ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు.ఈ సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గారితో వర్చ్యువల్ సమావేశానికి అన్ని లైన్ శాఖల ం విద్యా శాఖ, బీసీ/ఎస్సీ/ఎస్టీ/ మైనారిటీల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. ఈ వర్చువల్ సమావేశం డీఎంహెచ్ఓ, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయం నుండి పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సతీమణి ఈటెల జమునకు శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవం వేడుకలకు ఆహ్వానం

### ఆహ్వాన లేఖ అందించిన ఆలయ కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్- ఆగష్టు 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం,లోని దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట లోఈనెల 9నుంచి 11 వరకు నిర్వహించబోయే శ్రీ శ్రీ శ్రీ భౌరంపేట బంగారు మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకకు బోనాల మహోత్సవంలో ఇరువురు దంపతులు కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరుతూ ఈరోజు ఆలయ కమిటీ సభ్యులు మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ సతీమణిఈటెలజమునకు ఆహ్వాన పత్రికను అందచేసారు. ఈ కార్యక్రమంలో బంగారు మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రౌడీషీటర్ హత్యకేసులో నిందితుల అరెస్టు -రిమాండ్

- నిందితుడు నుంచి 3 కత్తులు, ఆటో, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు,
- రౌడిషీటర్ పై 12 కేసులు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 6:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో నిన్న సాయత్రం జరిగిన హత్య కేసును పోలీసులు 24 గంటలలో చేధించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఎల్లమ్మబండకు చెందిన సయ్యద్ ఫాజిల్(48) స్క్రాప్ వ్యాపారం చేసుకుంటూ ఉండేవాడు. ఐదు సంవత్సరాల క్రితం అదే ప్రాంతానికి చెందిన మహబూబ్ కు తన సోదరుడితో కలిసి 11 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. ఇచ్చిన డబ్బులను వెనక్కి ఇవ్వమని మహబూబ్ ను అడగగా, డబ్బులను అడిగితే చంపేస్తానని ఫాజిల్ ను బెదిరించడంతో, అదే విషయాన్ని అతడు తన అల్లుడు సయ్యద్ జహంగీర్, షేక్ కరీం, షేక్ అమీర్ లకు తెలిపాడు. వారు మహబూబ్ నుండి డబ్బులు వసూలు చేయటం లేదా అతడిని అంతమొందించాలని పన్నాగం పన్నారు. దాని ప్రకారం మంగళవారం ఎల్లమ్మబండలోని గుడ్ విల్ హొటల్ లో ఉన్న మహబూబ్ వద్దకు వెళ్ళి వాగ్వివాదానికి దిగారు, పథకం ప్రకారం ఒకరి తరువాత ఒకరు కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేసి అక్కడి నుండిఠ పరారయ్యారు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి, వారిని అరెస్ట్ చేసి, వారి నుండి హత్యకి ఉపయోగించిన మూడు కత్తులు, ఆటో, 4 సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడు మహబూబ్ పై రౌడీ షీట్ పై 12 కేసులలో అతడు నిందితుడని ఏసిపి తెలిపారు.

# కామ్రేడ్ అయోధ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 6:(నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి అయోధ్య నేడు ఉదయం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని వారి మృతికి సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున నివాళులు అర్పిస్తున్నమని అన్నారు. ఎలాంటి రాజకీయ కల్మషం లేకుండా, నీకచ్చిగా,పార్టీ పై ఎనలేని ప్రేమను కలిగి నిత్యం పార్టీ,ప్రజల కష్టాలను తీర్చడానికి కుటుంబం కన్నా సమాజ శ్రేయ్యాసే మిన్నగా భావించి నిరంతరం ప్రజలతో కలిసి పోరాటాలు చేసేవారని అలాంటి నాయకుడిని కోల్పోవడం కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే లోటు కాకుండా పార్టీకి,ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. వారికీ జిల్లా సమితి తరపున జోహార్లు అర్పిస్తు,వారి కుటుంబానికి సానుభూతుని తెలియచేస్తున్నమ్మని అన్నారు.

# దేవతారాధనతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 6:(, నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ఈస్ట్ లోని శ్రీ సంకటవిమోచనవీరాంజనేయ ఆలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానం ద్ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి చక్రవర్తి ట్రెజరర్ వెంకట్రెడ్డి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమ్మయ్య, శంకర్, రామచందర్, రాజ్ కుమార్, ఓబయ్య, గంగాధర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, ఎల్లా గౌడ్, శంకర్,బాల మల్లేష్, కాలే నాగేష్, బలరాం, నార్లకంటి కుమార్, శ్రీకాంత్, ఉమాపతి, వేణుగోపాల్, సతీష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి: నిరుపేదల పాలిటి పెన్నిధి

## ■ ఎమ్మెల్యే కెపి వివేకానంద్






**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 6:(నవభూమి ప్రతినిధి)** చింతల్ లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ మరియు కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 94 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 33 లక్షల 59 వేల రూపాయల విలువగల చెక్కులను కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకుల ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రులో చికిత్స పొంది ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, కొంపల్లి మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కుంటా సిద్ది రాములు, కస్తూరి బాలరాజు, కమలాకర్, నరేందర్ రెడ్డి, గౌడ్, సత్తిరెడ్డి, కిషోర్ చారి, శేఖర్ రావు, బస్వరాజు, సుధాకర్, సిద్దిక్, గుబ్బాల, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ గుప్తా, మెట్ల శ్రీను, బ్రహ్మానంచారి, మహమ్మద్ అజం, ఓంకార్ రెడ్డి, ఎల్లా గౌడ్, యేసు, సురేందర్ రెడ్డి, తెలంగాణ సాయి, మధుకర్ రెడ్డి, విజయ్, ఇస్మాయిల్, అఖిల్, ముకుందం, మెట్ల శ్రీను, నాగేష్, యాదగిరి గౌడ్, శివ నాయక్, హమీద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# డిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాలో

## మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలంగౌడ్





**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 6:(నవభూమి ప్రతినిధి)** ఢిల్లీ జంతర్ మంతర్ లో వన్ వాయిస్. వన్ విజన్.యునైటెడ్ బీసీ అనే నినాదంతో జరిగే మహా ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. స్వాతంత్ర భారతదేశంలో బహుజన వర్గాలకు విద్య,ఉద్యోగం,రాజకీయం ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గార్ల నాయకత్వం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ కుల,జన గణన చేసి దేశానికి ఆదర్శనంగా నిలిసింది కావున కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో ఈరోజు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ పెద్దలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్, రాష్ట్ర మంత్రివర్యులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు,కార్పొరేషన్ చైర్మన్ లు, బీసీ సంఘాల నాయకులు, ఇండియా కూటమి ఎంపీ లతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ముఖ్యతిధిగా హాజరు కానున్నారు

# ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీల రిజర్వేషన్‌పై ధర్నా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 6:** రేపు బీసీల రిజర్వేషన్ బిల్లుకు మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శంగా ఉంది, దేశానికి దశ, దిశను నిర్దేశిస్తుంది, రిజర్వేషన్ బిల్లును ఆమోదిస్తున్నామని, మా గొంతు కలుపుతామని కాంగ్రెస్ ఎంపీలతో పాటు, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ధర్నా వద్దకు వచ్చి మద్దతు తెలిపారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన చట్టబద్ధమైన పనులు పూర్తి చేసాం, పార్లమెంట్లో చర్చ కోసం మన ఎంపీలు అడ్జెండ్మెంట్ మోషన్ ఇచ్చి మాట్లాడుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం తన పనిని పూర్తి చేసింది కేంద్రమే ఆమోదముద్ర వేయాలి అన్నారు. దశాబ్దాల ఓబీసీలకల నెరవేరాలి, అసెంబ్లీలో మద్దతు తెలిపిన బిజెపి పార్లమెంట్ లోను మద్దతు తెలియజేస్తుందని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. బీసీల రిజర్వేషన్ అంశం కాంగ్రెస్, బిజెపి పార్టీలకు సంబంధించింది కాదు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని డిప్యూటీ సీఎం అన్నారు. తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారింది, తెలంగాణ రైజింగ్.. రైజింగ్ అన్నారు. బిల్లు పంపిన తర్వాత ఆర్డినెన్స్ ఏంటని అవగాహన లేని కొందరు నేతలు మాట్లాడుతున్నారు కానీ స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ మించకుండా బిఆర్ఎస్ నేతలు పెట్టిన పరిమితిని తొలగించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ఆర్డినెన్స్ తెచ్చిందనీ డిప్యూటీ సీఎం వివరించారు. కేంద్ర నుంచి బిల్లు తెచ్చుకుంటే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ 50% మించకూడదన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన నిబంధన అడ్డం వస్తుంది కాబట్టి ఆర్డినెన్స్ తెచ్చాం అన్నారు. జంతర్ మంతర్ ధర్నా భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అందులో ఎలాంటి సందేహం లేదని డిప్యూటీ సీఎం అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం, విద్య ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ త్వరితగతిన సాధించేందుకు, రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లును ఆమోదింప చేసుకునేందుకు చేపట్టిన ఈ ధర్నా ఆషామాషీ వ్యవహారం కాదు అని డిప్యూటీ సీఎం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్తు క్యాబినెట్ ఆమోదించి బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ కు పంపాం అన్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడం మా బాధ్యత అని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే చేపట్టినప్పుడు ఇది సాధ్యమా అని పలువురు నేతలు అవహేళనగా మాట్లాడారు, చేసి చూపిస్తామని మా నాయకుడు రేవంత్ రెడ్డి చెప్పి చేసి చూపించారని తెలిపారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది, సర్వేలో ఏ చిన్న పొరపాటు జరగకుండా సైంటిఫిక్ గా సర్వే చేయాలని నా ఆధ్వర్యంలో ఉన్న ప్రణాళికా శాఖకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ అప్పగించింది. 1.05 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల సేవలు వినియోగించుకుని ఏ రాజకీయ పార్టీ ప్రశ్నించలేని రీతిలో సర్వేను విజయవంతంగా పూర్తి చేశాం అన్నారు. సర్వే కార్యక్రమం చేపట్టేందుకు తనకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ కు ధన్యవాదాలు అని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే ముగిసింది మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ సబ్ కమిటీ ముందు సర్వే వివరాలు పెట్టగా గొప్పగా జరిగింది అని క్యాబినెట్ కు పంపారు, క్యాబినెట్లో ఆమోదం పొంది అసెంబ్లీలో చర్చకు పెట్టి అన్ని రాజకీయ పక్షాలతో ఆమోదింప చేసుకొని బిల్లును రాష్ట్ర గవర్నర్ కు పంపాము, గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపారు, వారు ఆ బిల్లును ఆమోదించాల్సి ఉన్నది అని డిప్యూటీ సీఎం వివరించారు.

## ఆలోచించకపోతే, ఆయుష్ హుష్ కాకి..! -రోడ్డు భద్రతపై అవగాహన పెంచిన 'లీడ్ ద చేంజ్" -విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

హైదరాబాద్- ఆగష్టు 6:(నవభూమి ప్రతినిధి) రోడ్డు భద్రత ను పాఠ్యాంశంగా చేర్చాలన్న వక్తలు - నిరంతరం రోడ్డు ప్రమాదాలపై ప్రముఖుల ఆవేదన. - హాజరైన డా. ఏ.వి. గురువా రెడ్డి, విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి, గోపాల్‌రెడ్డి,గేయ రచయిత సుద్దాల. - ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీలక కార్యక్రమం ఘనంగా జరిగింది.













## అనుమతులు లేకుండా 5 ఫ్లోర్లు నిర్మిస్తున్న బిల్డర్‌పై

# క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- బిజెపి మాజీ అధ్యక్షులు ఆకులు సతీష్
- కాంగ్రెస్ నాయకులు వత్తిడి మానుకోవాలి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 6:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మునిసిపల్ పరిధి మల్లంపేట సర్వే నెంబర్ 272/%ూూా%, ప్లాట్ నెంబర్ 88,89 అనుమతులు లేకుండా 5 అంతస్తుల కమర్షియల్ నిర్మాణం జులై 3-2024 కూల్చివేసిన మళ్లీ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆ బిల్డర్ పై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసిన నిజాంపేట బి.జె.పి మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ మేడ్చల్ జిల్లా దుండిగల్ మునిసిపల్ మల్లంపేట సర్వే నెంబర్ ది272/%ూూా%, ప్లాట్ నెంబర్ 88, 89 లో హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా గతంలో ఐదంతస్తుల కమర్షియల్ నిర్మాణం చేయగా, మా ఫిర్యాదు మేరకు 2-07-2024 మున్సిపల్ అధికారులు అన్నిస్లాబులను కూల్చివేయడం జరిగింది. కానీ గత పది రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండానే గతంలో కూల్చివేసిన బిల్డింగ్ మళ్లీ నిర్మాణ పనుజోరుగాసాగుతున్నాయి, తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 %బఅనవతీ ంవష్ఱశీఅ% 178(2) ప్రకారం అనుమతులు లేకుండా నిర్మాణాన్ని కూల్చివేయడం కాకుండా, సీజ్ చేసే అధికారం మున్సిపల్ అధికారులకి ఉన్నది, ఈ మల్లంపేట నిర్మాణం నందు ఒకసారి అనుమతులు లేదని కూల్చివేసిన మరొకసారి ఎలాంటి అనుమతులు పొందకుండానే నిర్మాణం చేయడం కారణం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఒత్తిడిలే కాకుండా, మున్సిపల్ అధికారులు కూడా లోపాయికారిగా సహకరిస్తున్నట్టుగానే కనిపిస్తుంది. కావున తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం అనుమతులు లేకుండా గతంలో ఒకసారి







కూల్చివేసిన భవనాన్ని మళ్లీ అనుమతులు పొందకుండా నిర్మిస్తున్నారు కావున, బిల్డింగ్ మొత్తాన్ని కూల్చివేయాలని అదేవిధంగా నిర్మాణదారుడుపై పోలీస్ కేసు నమోదు చేయాలని నిర్మాణాన్ని కూల్చివేయడానికి ఆయన ఖర్చుని బిల్డర్ నుండే వసూలు చేయాలని మా యొక్క డిమాండ్.

సర్వే నెంబర్ 272 ప్లాట్ నెంబర్ 88,89 మల్లంపేట నందు అనుమతులు లేకుండా గతంలో ఒకసారి కూల్చివేసిన మళ్లీ నిర్మాణం, తక్షణమే నిర్మాణాన్ని కూల్చివేయాలి.

లిఅనుమతులు లేకుండా పదేపదే నిర్మాణం చేస్తున్నారు కావున భవన నిర్మాణదారుడుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.భవన నిర్మాణదారుడు నుండి నిర్మాణం కూల్చివేయడానికి అయ్యే ఖర్చును కూడా వసూలు చేయాలి. రాజకీయ ఒత్తిడీలు మానుకోవాలి. అనుమతులు లేకుండా నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అధినాయకుడి సోదరులు అని ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారు

## పోచంపల్లి 120 కాలనీలోని

# ప్రభుత్వ స్థలాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో 120కాలనీలో రోజు అక్రమ నిర్మాణాలు
- శని ఆదివారాల్లో భూబకాసులు బరితెగించి నిర్మాణాలు
- టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కోట్ల రూపాయల ప్రభుత్వం భూమి స్వాహా ప్రభుత్వ భూములవైపు అధికారులను పోకుండా కట్టడి చేసింది తెలిసిందే
- రెవెన్యూ అధికారులు అందినంత దండుకొని వదిలేస్తున్నారు
- కాలనీలో విఆర్ఏల హవా
- ఇప్పటికే 58,పట్టాలంటూ ఓవైపు,మరో 59జీవో అంటూ ప్రభుత్వ స్థలాలో నిర్మాణాలు
- రెవెన్యూ అధికారులు పరిశీలించిన దాఖాలాలు లేవు, ఇది 120 కాలనీ పరిస్థితి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 6:(నవభూప్రతినిధి)** డిపోచంపల్లి పరిధిలోని 120కాలనీలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యారనీ విమర్శలు వస్తున్నాయి. ఇది అంతా రెవెన్యూ అధికారులు - ప్రజాప్రతినిధుల సహకారం తో ప్రభుత్వం భూమి మాత్రమైనా విషయం తెలిసిందే.రెవెన్యూ అధికారులు వస్తుంటారు పోతుంటార్ 120 కాలనీ అంటే పండిన పంట, వారిని అడిగే నాథుడే లేడు,. భూబకాసురులు కిందిస్థాయి అధికారులు మ్యామ్యాలు అందిస్థు, వారి పనివారు చేస్తే, లక్షల రూపాయలు దండుకుంటున్నారనీ విమర్శలు వినిపిస్తున్నాయి. భూబకాసురులు 58,పట్టాలు, మరో వైపు 59,జీవోకింద్ర కట్టామని చూపిస్తూ వారి వాటా కిస్థు, నిర్మాణాలు చేస్తున్నా విషయం తెలిసిందే.

120కాలనీ పరిధిలోని 120కాలనీ, డాక్టర్ బస్తీ, చంద్రశేఖర నగర్ బస్తీలు వెలిసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ స్థలంలో అక్రమనిర్మాణాలు జరుగుతున్నాయన్నా సమాచారం వేస్తే, తప్ప, రెవెన్యూ అధికారులు కింద్రిస్థాయి సిబ్బంది చూసిన దాఖాలాలు లేవు,ఇప్పిటికైనా భూబకాసులను కట్టడి చేయకపోతే ప్రభుత్వం స్థలం కన్పించకుండా పోకతప్పద్. కాలనీ మాత్రం ఓ సముద్రం మారిపోయింది.

ప్రభుత్వ స్థలాలో బహుళస్థుల భవనాలు నిర్మాణాలు జరుగుతున్నా, మున్సిపల్ నుంచి అనుమతులు లేకుండా చేస్తున్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాకుండా పోతున్నా విషయం తెలిసిందే. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిందేనంటున్నారు





